జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 18 జూన్ 2025
పేజీలు : 10



## మునుగోడు నియోజకవర్గంలో రోడ్లన్నీ 5.5 మీటర్ల వెడల్పు ఉండాలి



# గ్రామాల్లో మొదలైన రాజకీయ సందడి



ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

బీసీ రిజర్వేషన్లు తేలకపోవడంతో వాయిదా

పెరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు

నెలాఖరులో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం

మొదట జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు

ఆ తరువాతే పంచాయతీలకు..

సిద్ధమవుతున్న అధికార యంత్రాంగం

10

మొదట జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాతే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అయితే జూలై రెండో వారంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలంటే ఈ నెల చివరిలోగా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉంటుంది. లేదంటే వచ్చే నెల మొదటి వారంలో షెడ్యూల్ ఇస్తే వచ్చే నెలాఖరు లేదా ఆగస్టు మొదటి వారంలో ఎన్నికలు నిర్వహించే వీలుంటుంది.

## గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎందుకు చెల్లిస్తున్నారు



బడా కాంట్రాక్టర్ల బిల్లులు ఎందుకు ఇస్తున్నారు

ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్ ఎందుకు ఇస్తున్నారు

గత ప్రభుత్వ భవనాలు ఎందుకు వాడుకుంటున్నారు

రుణమాఫీ రైతుబంధు ఇందిరమ్మ ఇల్లు మంచి పథకాలు ఇస్తారు

గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు మాత్రం ఇవ్వరా..!

సర్పంచులపై కక్ష సాధిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

## డిసెంబర్‌తో సిపిఐ పార్టీకి 100 ఏళ్లు పూర్తి



నిజాం సర్కారుపై సాయుధ పోరు చేసిన సిపిఐ

భూస్వామ్య వ్యవస్థ పై పోరాటం చేసిన పార్టీ

పెత్తందారుల నుండి పేదలకు విముక్తి కల్పించిన సిపిఐ

ఈనెల 27న సిపిఐ 15 వ మండల మహాసభ జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్

2



## మహిళల ఆత్మస్థైర్యానికి స్ఫూర్తి

### ఇండియా తొలి మహిళ బస్ డ్రైవర్ సరితా నాయక్

మహిళల ఆత్మస్థైర్యానికి స్ఫూర్తిగా నిలుస్తుంది ఇండియా మొట్టమొదటి బస్ డ్రైవర్ సరిత నాయక్... ఎక్కడో మారుమూల తండాలో పుట్టి... కుటుంబ పోషణ కోసం ఆటో నడిపి... కొంతమంది పెద్దల సహకారంతో దేశ రాజధాని ఢిల్లీ చేరుకుని... క్యాబ్ డ్రైవర్ గా... ఆపై బస్ డ్రైవర్ గా తర్ఫీదు పొంది... రాష్ట్రపతి చేతుల మీదుగా ఇండియా మొట్టమొదటి మహిళా బస్ డ్రైవర్ గా ప్రశంస అందుకుని... ఆపై స్వరాష్ట్రానికి తిరిగి వచ్చి ఆర్టీసీలో కొలువు కోసం దరఖాస్తు చేసుకోవడం... మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్ల సహకారంతో ఎలక్ట్రికల్ బస్సు నడిపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అనుకున్న లక్ష్యం సాధించి ఎందరో మహిళలకు స్ఫూర్తిగా నిలిచింది సరిత నాయక్.

# డిసెంబర్ తో సిపిఐ పార్టీకి 100 ఏళ్లు పూర్తి

నిజాం సర్కారుపై సాయుధ పోరు చేసిన సిపిఐ
భూస్వామ్య వ్యవస్థ పై పోరాటం చేసిన పార్టీ
పెత్తందారుల నుండి పేదలకు విముక్తి కల్పించిన సిపిఐ
ఈనెల 27న సిపిఐ 15 వ మండల మహాసభ జయప్రదం చేయండి
సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపురం, **జూన్ 17, (ప్రజాజ్యోతి) :** పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈనెల 27న సిపిఐ పార్టీ 15వ మండల మహాసభను నిర్వహిస్తున్నట్లు గాలయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం మహాసభకు సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సిపిఐ పార్టీని ఏర్పాటు చేసి డిసెంబర్ తో వంద సంవత్సరాలు పూర్తి అవుతుందన్నారు. ఈ వందేళ్లలో సిపిఐ పార్టీ దేశవ్యాప్తంగా పేద ప్రజల కోసం వేలాది ఉద్యమాలను నిర్మించిందన్నారు. దేశ స్వాతంత్రోద్యమం తో పాటు రాచరిక, భూస్వామ్య పెత్తందారి వ్యవస్థలపై అనేక పోరాటాలను చేపట్టిందన్నారు. తెలంగాణలో నిజాం సర్కారుపై ప్రజలతో కలిసి సాయిధ పోరాటాలు చేసిందన్నారు. దున్నేవానికి భూమి నినాదాన్ని అందిపుచ్చుకొని వేలాది ఎకరాల భూములను పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదన్నారు. నిరంతరం పేదల పక్షాన నిలిచి పోరాడిందన్నారు. మునుగోడు నియోజకవర్గం లో తాగునీటి కోసం అనేక ఉద్యమాలు



చేపట్టిన చరిత్ర ఉందన్నారు. సిపిఐ పార్టీ చేపట్టిన పోరాటాల ఫలితంగానే సాగు, తాగు నీటి ప్రాజెక్టులను ప్రభుత్వాలు చేపట్టాయని గుర్తు చేశారు. ఈ ప్రాంత అభివృద్ధిలో సిపిఐ పార్టీ కీలక భూమిక పోషించిందని బచ్చనగోని గాలయ్య యాదవ్ గుర్తు చేశారు. ఈనెల 27న నిర్వహించే మండల మహాసభను జయప్రదం చేయడానికి పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య , మండల నాయకులు పొట్ట శంకరయ్య, వీరమల్ల యాదయ్య, కొండూరు వెంకటేష్, సుర్వి నరసింహ, మంచాల జంగయ్య, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, తోకల రాంరెడ్డి, పందుల యాదగిరి, భీమనపల్లి కప్పల నరసింహ, గుండు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక బోధనా పద్ధతులతో విద్యార్థులను ఆకర్షించాలి

బడిబాటతో విద్యార్థుల నమోదు పెంచాలి
– జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి

**దామరచర్ల, జూన్ 17,( ప్రజాజ్యోతి ):** ఆధునిక బోధనా పద్ధతులతో విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేరేలాఆకర్షించాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆదేశించారు. మంగళవారం మండలంలోని దిలావర్పూర్, ఇంద్రానగర్, దామరచర్ల లలోని పాఠశాలలు, భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల తయారీ, పాఠ్యప్రణాళిక, పీరియడ్ ప్రణాళిక బోధనోపకరణాలను ఉపయోగించే విధానాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదు నిరంతరం నిర్వహించాలన్నారు. పాఠశాలలకు హాజరైన విద్యార్థులకు అభ్యసన వాతావరణం వైపు మళ్లించుటకు భాషా కృత్యాలు, గణిత కృత్యాలతో పాటు కథలు చెప్పించడం, డిజిటల్ తరగతులు నిర్వహించడం వంటి కృత్యాలు చేయించి పాఠశాల వైపు విద్యార్థులను ఆకర్షితులను ప్రతి ఉపాధ్యా యుడు తరగతి గదిలో అమలుపరచాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన మెనూ విధిగా అమలు పరచాలని వారానికి మూడుసార్లు గుడ్లు అందించాలని ఆదేశించారు. కొన్ని పాఠశాలల్లో ఏకరూప దుస్తులు అందనందున సంబంధిత అధికారులను మందలించారు. పాఠ్య



పుస్తకాలు నోట్ పుస్తకాలు ఏకరూప దుస్తులు ప్రతి విద్యార్థికి చేరి తల్లిదండ్రుల సూచనలనుఅమలుపరిచి ఆహ్లాదకరమైన తరగతి వాతావరణంలో అభ్యసన ప్రక్రియలు అమలు పరచాలని తెలిపారు. దామరచర్ల లోని భవిత కేంద్రం ఆధునీకరణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ భవిత కేంద్రంలో కృత్యాధార బోధన ద్వారా విలీన విద్య పొందాలని,ప్రతివారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించి తల్లిదండ్రులు ఇంటి వద్దనే నిర్వహించే విధముగా తర్ఫీదులు ఇవ్వాలని పేర్కొన్నారు. వారి వెంట మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కేతావత్ సైదా నాయక్, బండా వెంకటరెడ్డి, శ్రీనివాస్,గోవర్ధన్ రెడ్డి, వీరయ్య, రవి లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**అనంతగిరి, జూన్, 17( ప్రజాజ్యోతి)**ఁఅనంతగిరి మండలం పాలవరం అంగన్వాడీ కేంద్రం 1 ఆధ్వర్యంలో అమ్మ మాట–అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా నమోదు చేసుకున్న మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అంగన్వాడీ టీచరు కె.సైదమ్మ సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం. సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

మండల విద్యాధికారి ఛత్రు నాయక్



**గరిడేపల్లి,జూన్ 17(ప్రజా జ్యోతి):** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాల కోసం 2025 జూన్ 19 న పోటీలు నిర్వహిస్తున్న ట్లు మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ తెలిపారు.మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హకీంపేట, కరీంనగర్,ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 2025– 26 సంవత్సరానికి గాను నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 19న మండల స్థాయి నిర్వహించి ఎంపికైన విద్యార్థులకు,ఈ నెల 23 నుండి 26 వరకు జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు.పోటీల్లో ఎంపికైన విద్యార్థులు 2025 జూలై 01 నుండి 05 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. బాల, బాలికలకు నలభై సీట్లు ఉంటాయన్నారు. హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్‌లలోని క్రీడా పాఠశాలల్లో చేరేందుకు 2016, సెప్టెంబర్ 02 నుంచి 2017, ఆగస్ట్ 31 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రం, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాల న్నారు. ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్,వర్టికల్ జంప్, స్టాండింగ్స్, బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్‌త్రో, 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్‌తో పాటు పలు పోటీలను, ఫిజికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆన్ లైన్లో లో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.ఈ ఆవకాశాన్ని పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నియోజకవర్గ ముదిరాజ్ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కోదాడ టౌన్, జూన్ 17 ( ప్రజా జ్యోతి):** పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లోని శనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పుడు ఎవరు ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్, నియోజకవర్గ కన్వీనర్ ముసీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు మిఠాయిలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు అల్లి వీరబాబు, మూసి మట్టయ్య, సాగర్ల నాగేశ్వరరావు, చిలక రమేష్, పిల్లుట్ల లక్ష్మయ్య, వేముల శ్రీనివాస్, నరసింహారావు, సత్యనారాయణ, కే రామారావు, మల్లయ్య, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాంపుర హైస్కూల్లో ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం లలో బోధన

**6 నుంచి 10 వరకు ఉర్దూ, 6 నుంచి 8 తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం**

**విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**హెడ్మాస్టర్ రాబియా**

**మిర్యాలగూడ,జూన్ 17, ( ప్రజాజ్యోతి ):**మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపూర జ్యోతి హాస్పిటల్ సమీపంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం లో ఉచిత విద్యను అందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలుఏ డబ్ల్యూ ఎస్ రాబియా మంగళవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇస్లాంపుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉర్దూ మీడియం 6 తరగతి నుంచి 10 తరగతి వరకు విద్యను అందిస్తున్నామని, 6 తరగతి నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించామని ఆమె తెలిపారు. ఎలాంటి ఫీజులు, డొనేషన్లు లేవని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రతి సబ్జెక్టుకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేస్తున్నామని, విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకములు, రెండు జతల యూనిఫామ్ లు, ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనము ఇవ్వడం జరుగుతుందని ప్రతివారం మూడు కోడిగుడ్లు ఉడకబెట్టినవిఇస్తామన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ వ్యక్తిగత శ్రద్ధ వహించడం జరుగుతుందని క్రీడలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ఇంటింటికి వెళ్లివిస్తృత ప్రచారంచేస్తున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా అందిస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ ప్రభుత్వ బడిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.పాఠశాలలోని విద్యార్థులందరికి ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయాబ్ ఖాన్, బాబా, పి.ఈ.టి. అష్రఫ్, ప్రవీణ, ఫర్వీన్, నజ్మీన్, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు



# గొల్ల కురుమల బ్యాంక్ అకౌంట్ ఫ్రీజింగ్ ఎత్తివేయాలని ఎమ్మెల్యేకు వినతి

**మండల యాదవ్ సంఘం అధ్యక్షుడు ఏదు కొండలు యాదవ్**

**నాంపల్లి, జూన్,17(ప్రజా జ్యోతి):**మునుగోడు నియోజకవర్గం గొల్ల కురుమలు మంగళవారం మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మునుగోడు క్యాంప్ కార్యాలయంలో నూతన యాదవ సంఘం నాంపల్లి అధ్యక్షుడిగా అబ్బనబోయిన ఏడుకొండల యాదవ్ ఎన్నికైన సందర్భంగా రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలో గొల్ల కురుమలు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నగదు బదిలీ గొల్ల కురుమల ద్వారా రూ. 44,750 డిడి రూపంలో డబ్బులు కట్టించుకుని ఆ డబ్బులను ఇంతవరకు రాకుండా అకౌంట్లను ఫ్రీజ్ చేసినారు. తక్షణమే బ్యాంక్ అకౌంట్ లో రూ .1,58,000 వేసి మరుసటి రోజు తక్షణమే వారి బ్యాంకు ఎకౌంట్లు ఫ్రీజింగ్ చేయడం వలన కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్ల కు కల్పించే రూ. 500 బోనస్ వంటి పథకాలను బ్యాంక్ అకౌంట్లో అమౌంట్ వేయడం వలన ఆ అమౌంట్ తీసుకో లేకుండా ఫ్రీజింగ్ పెట్టడం వలన గొల్ల కురుమలు చాలా ఇబ్బంది పడుతున్నారు.ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యేకు వినతిపత్రంలో సమర్పించారు. తక్షణమే గొల్ల కురుమల బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజింగ్ ఎత్తివేయాలని మునుగోడు రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఇట్టి విషయంపై ఎమ్మెల్యే స్పందించి నల్గొండ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి గొల్ల కురుమల ఫీజింగ్ ఎత్తివేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు నేతల ఆంజనేయులు యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు బట్టు జగన్ యాదవ్, యాదవ సంఘం నాయకులు సుధన బోయిన రమేష్, సుధనబోయిన పర్వతాలు, నేతల కొండలు, చందు, శ్రీనివాస్, జక్కుల జగన్, నూనె వెంకటేష్, జక్కల శ్రీను ,సూధన బోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం స్థలం పరిశీలన

**హాలియా,జూన్17(ప్రజా జ్యోతి) :**ఎనాగార్జునసాగర్ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం 25 ఎకరాల మేరకు స్థలం అవసరం ఉండగా మండల పరిధిలోని ఇబ్రహీంపేట లో ఎన్ఎస్ పి స్థలాన్ని మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ స్థల పరిశీలన చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెద్దవూర, అనుముల, తిరుమలగిరి (సాగర్) నిడమనూర్ మండలాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలం సేకరణకై పరిశీలన ఇప్పటికే పెద్దవూర మండల పరిధిలోని చలకుర్తి గ్రామంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు భూములను,జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆదివారం నిడమనూరు మండల పరిధిలోని ఊట్కూర్ గ్రామంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి భూములను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట తహసిల్దార్ రఘు,సర్వేయర్ పోకల విజయ్ కుమార్ ఉన్నారు.



# ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన వసతి గృహ

**నూతన సంక్షేమ అధికారులు**



**మిర్యాలగూడ, జూన్ 17, (ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని బీసీ,ఎస్సీ,ఎస్టి శాఖల వసతి గృహాలకు నూతనంగా నియామకమైన సంక్షేమ అధికారులు అందరూ మంగళవారం రాష్ట్ర వసతి గృహ సంక్షేమ అధికారుల యూనియన్ కోశాధికారి బైరబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎం ఎల్ ఏ బత్తులలక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)ని మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న నిధులను వినియోగించుకుని విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ఆయా వసతిగృహాలలో నెలకొన్న సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సకాలంలో విద్యార్థులకు నోట్ బుక్స్, దుప్పట్లు, ట్రంకు పెట్టెలు, కాస్మోటిక్ వస్తువులుఅందజేయడంతో పాటు, నాణ్యమైన భోజనం పౌష్టికాహారం అందజేయాలని కోరారు. విద్యార్థుల సంక్షేమం పట్ల విస్మరిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఏబీసీడబ్ల్యూఓ కొణతం చంద్రారెడ్డి, వసతి గృహ సంక్షేమ అధికారులు టి. వెంకటేశ్వర్లు, నుస్రత్ అలీ,లక్ష్మయ్య,జానిమియా, పార్వతి , సీతా సావిత్రి, కవిత,సోమరాజు, తోట నరేష్, మంగమ్మ , సంధ్యా రాణి, సతీశ్, బి.రామకృష్ణ, తరుణ్, రాకేష్, హరీష్, బి.రామకృష్ణ, మంజుల, స్వాతి,ఫణికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**తుర్కపల్లి మండలం, జూన్ 17(ప్రజా జ్యోతి)** మండలంలో అర్హులైనటువంటి పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల మహాసభను నాగపురి నరసింహ వసంతల అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల్లోకి అడిగి పెడుతున్న కమ్యూనిస్టు పార్టీ నాటి నుండి నేటి వరకు ప్రజల ప్రక్షాళన నిలబడి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. అర్హులందరికీ పథకాలు అమలు చేయడానికి సిపిఐ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. అనంతరం మండల కార్యదర్శిగా సిల్వేరు దుర్గయ్యను, సహాయ కార్యదర్శిగా గుంటుపల్లి సత్తయ్యను ,16 మంది మండల కౌన్సిల్ సభ్యులు, 9 మంది మండల కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు గ్రామాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, మహిళా సామాజిక జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సంజమ్మ, మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య, నాయకులు గుంటుపల్లి సత్తయ్య, వల్లభ భగవంతు, పూరుమాని వసంత, కొండ అంజమ్మ పాల్గొన్నారు

# శ్రీనివాస్ నగర్ అంగన్వాడీలో...చిన్నారులకు అక్షరాభ్యాసం

**మిర్యాలగూడరూరల్, జూన్ 17, (ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో అమ్మ మాట –అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో చిల్లాపురం సెక్టార్ శ్రీనివాస్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసంనిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించబడే ప్రీ స్కూల్ విద్యను పిల్లలు సద్విని యోగంచేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అన్ని రకాల సదుపాయాలున్నాయని, ప్రీ స్కూల్ బుక్స్, భోదనోపకరణాలు, ఆట పాటల ద్వారా పిల్లల సృజనాత్మకను మెరుగుపరిచే విధంగా అంగన్వాడీ ప్రీ స్కూల్ విద్య పైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అందరూ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించబడే నాణ్యమైన ప్రీ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. షెడ్యూల్ లో భాగంగా ఏడుగురు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ అలంకరించబడి, అదేవిధంగా పిల్లలకు పుష్పగుచ్చాలందించారు. పండుగ వాతావరణంలో అర్హులైన లబ్ధిదారులను అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించారు.అనంతరం పిల్లలు తల్లిదండ్రూలతో సెల్ఫీ ఫోటో దిగి పిల్లలను సంతోషపర్చారు. ప్రీ స్కూల్ లో



పిల్లలనమోదు, పౌష్టికాహారంప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మమాజీ సర్పంచ్ బి. వెంకటరమణ చౌదరి,చిల్లాపురం సెక్టార్ సూపర్వైజర్ ఆర్. వాణి, దసూపర్వైజర్స్ రాధిక, హేమా దేవి, పద్మ, నజీమా బేగం మొహమ్మద్, లీలా కుమారి, నాగమణి బిసి కవితఅంగన్వాడీ టీచర్స్ భవాని, శంకరమ్మ, సక్కు, లలిత, ప్రమీల, నాగమ్మహెల్పర్ మంగ ఏఎన్ఎం రెహనా, జయరాణి, శ్రీనివాస్, ఆశా వర్కర్ కుమారీ, స్వయం సహాయక సంఘాల సభ్యులు రాణి, ఎఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

**: సిపిఎం నాయకులు**

**చిట్యాల జూన్ 17(ప్రజా జ్యోతి)బీ** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దుల్లో నక్సలైట్ లను ఏరివేస్తామనే కారణం గా జరిపే మారణహోమం ను వెంటనే ఉపసంహరించాలని కోరారు.పొరుగు దేశమైన పాకిస్థాన్ తో మన భారత దేశం యుద్ధం ఆపినా,మన దేశ పౌరులు, మేధావులు , వామపక్ష, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు చర్చలు జరుపాలని కోరుతున్నా,కగార్ ను నిలిపి వేయకపోవడం విడ్డూరంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రదాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మినారాయణ,జిట్ట స్వామి, కోనేటి రాములు ,మాదరబోయన వెంకన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు రూపని ఇద్దయ్య, చంద్రమౌళి,చిరబోయిన లింగయ్య, మేడి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**హాలియా, జూన్17(ప్రజా జ్యోతి) :** ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మండల పరిధిలోని చలమారెడ్డి గూడెం గ్రామంలో గాలిమెట్టి ఎల్లమ్మ కు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సోమవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో రూ.10 వేలు నగదు నష్టంతో పాటు రిఫ్రిజిరేటర్,కూలర్, ఎల్ఈడి టీవీ,దుస్తులు అగ్నికి ఆహుతై పోయాయి.విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడి ఒకసారిగా మంటలు వ్యాపించి ఇల్లు మొత్తం మంటలు చెలరేగి క్షణాల వ్యవధిలో ఇల్లు మొత్తం దగ్ధమైందని బాధితురాలు,



స్థానికులు తెలిపారు. ఇంటిలోని రిఫ్రిజిరేటర్, ఎల్ఈడి టీవీ, కూలర్ రెండు సెల్ ఫోన్లు, బట్టలు కాలిపోవడంతో బాధితురాలు గాలిమెట్టి ఎల్లమ్మ నిరాశ్రయురాలైంది. దాదాపు రూ.3 లక్షలు పైగా నష్టం జరిగిందని యజమానురాలు దుఃఖంతో వాపోయింది.ఘటనా స్థలాన్ని పరిశీలించి తమకు ప్రభుత్వ సహాయం న్యాయం చేసి ఆదుకోవాలని స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు

## ఘనంగా కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ ఆధ్వర్యంలో శ్రీమతి నల్ల మాద ఉత్తమ పద్మావతి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కోదాడ టౌన్, జూన్ 17 (ప్రజా జ్యోతి):** స్థానిక నయా నగర్ లో కోదాడ నియోజకవర్గం క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులుయేసయ్య ఆధ్వర్యంలోఎమ్మెల్యే ఉత్తం పద్మావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు జీవించు సంవత్సరములు అధికమవాలని ఆయుష్ ఆరోగ్యాలతో ఉన్నత పదవులు అలంకరించి కోదాడ పట్టణానికి ఇంకా అభివృద్ధి పదంలో నడిపించి ప్రజలను మనలను పొందుకొని వర్ధిల్లాలని అన్నారు వారి కొరకు పాస్టర్లు నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ నాయకులు కాంగ్రెస్ నాయకులు గుండెపంగు రమేష్ గంధం పాండు క్రైస్తవ నాయకులు రాజేష్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల దోపిడి పై.... కళ్లకు గంతలతో వినూత్న నిరసన..!



**మిర్యాలగూడ, జూన్ 17,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడి పెద్ద ఎత్తున జరుగుతున్నప్పటికీ కూడా విద్యాశాఖ యంత్రాంగానికి కనిపించడం లేదా అంటూ మంగళవారం మిర్యాలగూడలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక ఆధ్వర్యంలో నాయకులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడలో విద్య వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతున్నప్పటికీ కూడా ప్రభుత్వ యంత్రాంగం వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అధికారులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారి పేద విద్యార్థులను ఆర్థిక క్షోభ కు గురి చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం స్పందించి మిర్యాలగూడలో విద్యా వ్యాపారాన్ని అరికట్టకపోతే బీసీ సంఘాలఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి ప్రభుత్వ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. పేద విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదవలేని దుస్థితి ఈ ప్రభుత్వ యంత్రాంగంతీసుకొచ్చిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి ఈరోజు మిర్యాలగూడలో లేకుండా పోయిందని కేవలం విద్యా వ్యాపారం మాత్రమే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోఅజయ్, గంగాధర్, ఇంద్ర, శంకర్, రమేష్, సైదులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం

రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి
కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం సాధ్యం
తుంగతుర్తి మండల అధ్యక్ష పదవి మాదిగలకు ఇవ్వాలి
తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి, జూన్ 17,(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకుంటున్నారని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతు బంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులు సాగుచేసిన అన్ని ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పంటకు ఎకరాకు 6 వేల చొప్పున నిధులు విడుదల చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల పెట్టుబడి అవసరాలు తీరడంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు రైతుల పేరుతో ప్రజా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. 10 సంవత్సరాలు పరిపాలించిన గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా అసమర్ధ పాలన కొనసాగించిందని ఎద్దేవ చేశారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలను ఆదుకునే రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని బాగుపడాలని అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేసి వారిని ఆదుకోవడమే కాకుండా, నిరుపేదల ఆత్మగౌరవ పథకంగా సన్నబియ్యం పథకాన్ని తీసుకువచ్చి చరిత్రలో నిలిచిపోయేలా ప్రజాపాలన కొనసాగిస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదనీ, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి నేటి వరకు మాదిగలకు మండల అధ్యక్ష పదవి రాలేదని సామాజిక సమీకరణాల నేపథ్యంలో రానున్న రోజుల్లో తుంగతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి మాదిగలకు ఇవ్వాలని ఎమ్మెల్యే మందుల సామేల్ కు,రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, తడకమల్ల పరుశురాం, మల్లెపాక సుమన్, జాజుగల్ల రాజు, అశోక్, నవీన్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మోతె లో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు



**మోతె జూన్ 17(ప్రజాజ్యోతి):** కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మంగళవారం మోతె మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వెలుగు వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి. కేక్ కట్ చేసి, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేస్తూ ఆనందోత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు వీరన్న మాట్లాడుతూ.... పద్మావతి రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని, ఆమె నాయకత్వంలో కోదాడ నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సామ రామిరెడ్డి , సర్వారం మాజీ సర్పంచ్ ఇందిరా పురుషోత్తం,బొక్క ఎల్లారెడ్డి, సురకంటి హనుమారెడ్డి, అయితే బోయిన వెంకన్న, బొడ్డు నరసయ్య, కారింగుల కనకయ్య, గురిజాల వెంకన్న, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, యువత, పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# చదువుతూ ఉజ్వల భవిష్యత్తు

: డీఈవో సత్యనారాయణ



**చౌటుప్పల్, జూన్ 17 ( ప్రజా జ్యోతి )** కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు కష్ట పడి చదువుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ అన్నారు. చౌటుప్పల్ మండలం అరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని ప్రతి ఒక్కరూ ఓ లక్ష్యాన్ని ఏర్పరుచుకొని అందుకు అనుగుణంగా చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నల్లెంకి శంకరయ్య, ఉపాధ్యాయులు శ్రీమతి శ్వేత, విజయ్ ప్రతాప్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఒక కోటి రూపాయల సిసి రోడ్లు



**రామన్నపేట జూన్ 17 ప్రజా జ్యోతి** రామన్నపేట మండలం శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో కొత్తగూడెం నుండి లక్ష్మాపురం వరకు ఒక కోటి రూపాయలతో ప్రారంభించిన సీసీ రోడ్డు ను క్వాలిటీ పరిశీలించిన పంచాయతీరాజ్ ఎస్సీ సిరిగిరెడ్డి సంజీవ రెడ్డి ఏఈ గాలయ్య గ్రామ నాయకులు శంబాల వెంకన్న, బత్తుల మల్లేష్, నవీన్ కుమార్ ,శాంబల రాజు, సెక్రటరీ విఠల్ ,కాంట్రాక్టర్ శ్రవణ్ , తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో అమ్మ మాట అంగన్వాడి బాట



**చిట్యాల జూన్ 17 (ప్రజా జ్యోతి)** చిట్యాల మండలంలోని వెలిమినేడు, ఆరెగూడెం, బొంగోని చెరువు గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలోని సేవలను చిన్నపిల్లల తల్లులు గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ విద్య, తదితర సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు. చిన్నపిల్లలకి అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వెలిమినేడులోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహా గౌడ్ పలకలను, బైకాని మాధవి శ్రీశైలం ప్రీస్కూల్ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం లు రేవతి, ధనలక్ష్మి నాయకులు కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, జహంగీర్,బైకాని అండాలు, అంగన్వాడి టీచర్స్ రేణుక, అండాలు,పద్మ, నవనీత, సునీత, ధనలక్ష్మి, కవిత, నాగేంద్రమ్మ, ఆయాలు, బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ జూన్17(ప్రజాజ్యోతి న్యూస్)** మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన కాడిగళ్ల రాములమ్మ అనారోగ్యంతో మరణించాగా, సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులకి ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5వేల రూపాయలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో వేములకొండ గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల వెంకన్న, కేసి రెడ్డి, జనార్దన్ రెడ్డి, బోడ బాలయ్య, మట్టి పల్లి రమేష్, కాడిగళ్ల నరసింహ, కాడిగళ్ల దేవేందర్, కాడిగళ్ల రాములు,ఏజెఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎందుకు చెల్లిస్తున్నారు

బడా కాంట్రాక్టర్ల బిల్లులు ఎందుకు ఇస్తున్నారు
ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్ ఎందుకు ఇస్తున్నారు
గత ప్రభుత్వ భవనాలు ఎందుకు వాడుకుంటున్నారు
రుణమాఫీ రైతుబంధు ఇందిరమ్మ ఇల్లు మంచి పథకాలు ఇస్తారు
గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు మాత్రం ఇవ్వరా..!
సర్పంచులపై కక్ష సాధిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం
మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ విమర్శ



సంస్థాన్ నారాయణపురం, జూన్ 17, (ప్రజాజ్యోతి) : గత ప్రభుత్వం చేసిన లక్షల కోట్ల అప్పులను వాటి వడ్డీలను క్రమం తప్పకుండా చెల్లిస్తారు. బడాబడా కాంట్రాక్టర్ల బిల్లులన్నీ ఇస్తారు, ఉద్యోగుల పెండింగ్ లు రిటైర్మెంట్ బెనిఫిట్ లు చెల్లిస్తారు. రుణమాఫీ, రైతుబంధు, ఇందిరమ్మ ఇండ్ల వంటిది పథకాలు అమలు చేస్తారు, కానీ అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు మాత్రం ఇవ్వరా..? అని మాజీ సర్పంచ్ల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు యాదయ్య గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. పైగా సర్పంచులు గత 18 నెలలుగా చేస్తున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు. మంగళవారం సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా సర్పంచులు రెండు నెలల పాటు పనిచేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గుర్తు చేశారు. తామంతా ప్రజల కోసం గ్రామాల అభివృద్ధి కోసమే పనిచేశాము కదా అని నిలదీశారు. ప్రభుత్వాలు చేసే అప్పులు ప్రజల కోసమే కదా, మరి అందరి బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం మాకు మాత్రం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. డబ్బులు లేవంటూనే వివిధ పథకాలకు శంకుస్థాపన లు ఎందుకు చేస్తున్నట్టున్నని నిలదీశారు. ప్రభుత్వం ఇటీవల సర్పంచులకు 153 కోట్ల రూపాయలు బిల్లులు రిలీజ్ చేసినట్లు తప్పుడు ప్రకటనలు చేయడం వల్ల అప్పులు ఇచ్చినవారు సర్పంచ్లను నిలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది సర్పంచులు అప్పుల బాధలు పడలేక ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ఏ జిల్లాలో ఉంటే ఆ జిల్లాలోని మాజీ సర్పంచ్ల అందర్నీ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఇకనైనా సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాష్ట్రక నాగయ్య, కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య, సభ్యులు బోడ నరసింహ, మేడబోయిన గణేష్, మన్నె పద్మా రెడ్డి, సాగర్, రవీందర్రావు, రవి ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కారం

మొహమ్మద్ గౌస్ పాషా.. జూనియర్ సివిల్ జడ్జి



తుంగతుర్తి, జూన్ 17, (ప్రజా జ్యోతి): శనివారం జరిగిన లోక్ అదాలత్ లో సూర్యాపేట జిల్లా లో తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టులో పెండింగ్ లో ఉన్న అత్యధిక కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా అన్నారు. మంగళవారం కోర్టులో న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడారు. తుంగతుర్తి కోర్టో అత్యధిక కేసులను పరిష్కరించి కక్షిదారులకు సమయాన్ని మరియు ఆర్థికబారాన్ని ఆదా చేసి త్వరగా న్యాయాన్ని అందించినట్లు తెలిపారు.అత్యధిక కేసులు పరిష్కరణ చేయడానికి సహకరించిన న్యాయవాదులకు, కోర్ట్ సిబ్బందికి మరియు పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞానసుందర్ మాట్లాడుతూ... జడ్జి గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కోర్టులో సమూల ప్రక్షలన చేస్తూ, కోర్ట్ లో సిబ్బంది కొరత వున్నప్పటికి కేసులను త్వరితగతిన పూర్తి చేస్తూ ఎంతో శ్రమిస్తూ కక్షిదారులకు న్యాయం జరిగే విధముగా కృషి చేశారని అన్నారు. ఈ సమావేశం లో జనరల్ సెక్రటరీ పర్వీన్, సీనియర్ న్యాయవాదులు వెంకటేశ్వర్ రావు, తాళ్లపల్లి సత్యనారాయణ, సత్యనారాయణ పిళ్ళే, రణధీర్, రవికుమార్, రాజారామ్, నాగరాజు, వజీర్, అనిల్ కుమార్ యాదవ్, సతీష్, వేణురాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు



భూదాన్ పోచంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి) పురపాలక కేంద్రంలోని మహామ్మాయి కాలనీలో అర్వపల్లి మనస్విక (6) చిన్నారిపై ఇంటి ముంగట వీధి కుక్కలు దాడి చేశాయి. సాయంత్రం 6:30 గంటల సమయంలో ట్యూషన్ కని బయలుదేరుతున్న సమయంలో ఇంటి బయటకు వచ్చిన మనస్విక మీద సుమారు 6 కుక్కలు చుట్టుముట్టి మొరగడం ప్రారంభించి ఒక కుక్క కాలు పట్టి పూర్తిగా కరవడం ప్రారంభించగా తన తల్లి జ్యోతి కుక్కలను బెదిరించడానికి వెళ్తున్న జ్యోతి పై కూడా కుక్కలు దాడి చేయడానికి ఎగబడటంతో వీధిలో అటుగా వెళుతున్న ఒక వ్యక్తి కట్టేలతో కుక్కలను తరమగా కుక్కలు పారిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోచంపల్లిలో మనుషుల ప్రాణాలకు రక్షణ లేకుండా ఉందని మీది కుక్కలను వెంటనే తొలగించాలని కాలనీ వాసులు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## సొంత ఖర్చులతో కోతుల నివారణ చర్యలు చేపట్టిన జంగారెడ్డి

- హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



చౌటుప్పల్, జూన్ 17 ( ప్రజా జ్యోతి ) మండలం లోని దేవలమ్మ నాగారం గ్రామంలో కోతులతో దాడిలో ప్రజలు. చిన్నపిల్లలు, పెద్దలు చాలా మంది గాయపడ్డారు. వాటి భయంతో చిన్నపిల్లలని ఆడుకోవడానికి, ఒంటరిగా పంపాలన్న భయంతో వనికిపోతున్నారు. కోతుల దాడిలో పదుల సంఖ్యలో చిన్న పిల్లలు పెద్దవాళ్ళ తీవ్రంగా గాయపడ్డారు.దేవలమ్మ నాగారం గ్రామ పంచాయతీ ప్రజలు, మహిళలు, రైతులు, పెద్దలు ఈ విషయమై స్థానిక శ్రీ ఆదిమహా విష్ణు చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా,అయన వెంటనే స్పందించారు. ఈ విషయమై దేవలమ్మ నాగారం గ్రామ పంచాయతీ పెద్దలతో వరకాంతం జంగారెడ్డి చర్చించి, కోతులను వెంటనే తరిమి కొట్టాలనే సంకల్పంతో, కోతులను పట్టే వాళ్ళని పిలిపించారు. తన సొంత ఖర్చులతో సుమారు రూ. లక్ష తో కోతులను పట్టిస్తున్నారు. సొంత ఖర్చులతో కోతులను పాటిస్తున్న వరకాంతం జంగారెడ్డి కి పలువురు గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు.

## సంరక్షణ యూత్ ఆధ్వర్యంలో మోటే రాజమౌళి కుటుంబానికి10,000 రూపాయలు సహకారం.



రామన్నపేట జూన్ 17 ప్రజా జ్యోతి రామన్నపేట పట్టణ కేంద్రంలో సంరక్షణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన మోటే రాజమల్లు కుటుంబానికి సంరక్షణ యూత్ అధ్యక్షులు మోటేగణేష్ ఆధ్వర్యంలో 10,000 వేలు రూపాయలు అందించినారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ మోటో రాజ మల్లు కుటుంబానికి అండదండగా ఉంటా మని నిరుపేద కుటుంబమైన రాజమల్లుకు ఇద్దరు ఆడపిల్లలు కలరు. ప్రభుత్వం స్పందించి రాజమల్లు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈతాపుల రాజు, మిరియాల మల్లేష్, మోటి రమేష్, మోటి మహేష్, బండ గణేష్, మోటే నరసింహ, మోటే బీరు మల్లు, కొండే మల్లేష్, మోటే యాదగిరి, మోటే నరేష్, కాటం రమేష్, గొరిగె విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అతిసార పై ముందస్తు చర్యలు చేపట్టాలి





మండల వైద్యాధికారి నరేష్

**గరిడేపల్లి,జూన్ 17(ప్రజా జ్యోతి):** అతిసార పై ముందస్తు చర్యలు చేపట్టాలని మండల వైద్యాధికారి నరేష్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాల కార్యక్రమం పై మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చేతుల్లోనే ఆరోగ్యం ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకుని మన జీవనశైలిని సాగించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కనీస జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండొచ్చు అన్నారు. ఐదు సంవత్సరాల లోపు జాగ్రత్తలపై ఆయన వివరించారు. ప్రధానంగా పిల్లల విషయంలో ప్రత్యేకమైన వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని, పిల్లలు ఎప్పటికప్పుడు తరచుగా చేతులను సబ్బుతో కడుకోవాలని,బహిరంగ మల విసర్జన చేయకూడదన్నారు. ఇళ్లలో ఉండే పెంపుడు జంతువుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, పెంపుడు జంతువులను పిల్లలు తాకినప్పుడు వెంటనే చేతులు శుభ్రం చేయాలన్నారు పుట్టిన శిశువులకు ఆరు నెలల పాటు కచ్చితంగా తల్లిపాలు అందించాలని పిల్లలకు పాలిచ్చే తల్లులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎవరికైనా పిల్లలకు వ్యాధి లక్షణాలు కనిపించినట్లయితే వారికి తక్షణమే అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు,జింక్ టాబ్లెట్లు,ఏఎన్ఎం,ఆశ కార్యకర్తల వద్ద అంగన్వాడి కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. 45 రోజులపాటు ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తల ద్వారా అతిసార వ్యాధి గురించి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా మెదడువాపు తదితర వ్యాధులపై ఆయన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రస్తుత సీజన్లో టైఫాయిడ్ వ్యాధి సోకే అవకాశాలు ఉంటాయని ఈ వ్యాధి రాకుండా కాచి చల్లార్చి నీరుని తాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత,ఎంపీడీవో సరోజ, మండల విద్యాధికారి చత్రు నాయక్,పిహెచ్ఎన్ శారద, సూపర్వైజర్ వెంకటరమణ, అంగన్వాడి సూపర్వైజర్స్, ఏఎన్ఎం కవిత,అంగన్వాడి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల పట్టణ రెవెన్యూ సదస్సులో 175 దరఖాస్తులు.



**నేరేడుచర్ల జూన్ 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా నేరేడుచర్ల పట్టణంలో మండల తహసీల్దార్ సురిగి సైదులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పట్టణంలోని వివిధ భూ సమస్యలు ఉన్న రైతుల నుండి మొత్తం 175 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం వెంకటరెడ్డి , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ , మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య , కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకన్న , రెవిన్యూ సిబ్బంది డిప్యూటీ తాహసిల్దార్ మౌనిక ఆర్. ఐ నరసయ్య , సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ , రాము , తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై అర్జీలను స్వీకరించిన తాసిల్దార్ లాల్ బహదూర్

**రామన్నపేట జూన్ 17 ప్రజా జ్యోతి** రామన్నపేట తాసిల్దార్ సి లాల్ బహదూర్. మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో పాల్గొని రైతు ల నుండి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేయవచ్చునని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శోభ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, జూనియర్ అసిస్టెంట్ స్రవంతి, గ్రామ కార్యదర్శి వి సైదిరెడ్డి, పి లావణ్య, ఏ ఆర్ ఐ ఎం రాజేష్, రికార్డ్ అసిస్టెంట్ శ్రీధర్, రైతులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, సదస్సులో హాజరైనారు.

## ఎకరాలతో సంబంధం లేకుండా రైతు భరోసా వేయడం హర్షణీయం

:కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి



**మల్లేపల్లి, జూన్ 17, (ప్రజాజ్యోతి):** మల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి మాట్లాడుతూ ఎకరాలతో సంబంధం లేకుండా భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాలో జమ చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలు నాయక్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమపథకాలే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

## గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మండల ఇన్చార్జి సందెల శ్రీనివాస్ మాదిగ

**భూదాన్ పోచంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య టౌన్ ప్రెసిడెంట్ పెద్దల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పోచంపల్లి మండల ఇన్చార్జి సందెల శ్రీనివాస్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ గ్రామాన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అన్ని గ్రామ కమిటీలు నిర్మాణం చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేయాలని కోరారు. ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి దేశంలోనే అన్ని సామాజిక ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాకరి నర్సింగరావు మాదిగ, శాపాక బిక్షపతి మాదిగ, సిర్పంగి వెంకటేష్,మాదిగ, కొమ్ము లక్ష్మణ్ మాదిగ, కరగల కుమార్ మాదిగ,కుక్క కుమార్ మాదిగ, కుక్క బాల నరసింహా మాదిగ, ఎడ్ల లింగస్వామి మాదిగ, చెరుకు నరేష్ మాదిగ, పొతగళ్ల శ్రీనివాస్ మాదిగ, కుతులారం యాదగిరి మాదిగ, సిర్పంగి మహేష్ మాదిగ, కొండమడుగు నరసింహ మాదిగ, మీసాల నరసింహ మాదిగ, సులుగూరి బాలకృష్ణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకంను సద్వినియోగం చేసుకోవాలి

– తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలో ఎవరైనా కుటుంబ యజమాని మరణించినట్లయితే వారి భార్య జాతీయ కుటుంబ ప్రయోజన పథకంను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో 20,000 రూపాయలు ఈ ప్రోగ్రాం కింద ఆర్థిక సహాయం చేయుటకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరడం జరుగుతుంది అని తెలిపారు. దరఖాస్తుకు కావలసిన డాక్యుమెంట్స్ 1. ఆధార్ కార్డ్ 2. మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్ 3. బ్యాంక్ పాస్ బుక్ 4. రేషన్ కార్డ్ 5. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ 6. కులం సర్టిఫికెట్ 7. ఆమ్ ఆద్మీ యోజన సర్టిఫికెట్ 8. దరఖాస్తుదారి ఫోటో పైన తెలియపరచినటువంటి డాక్యుమెంట్ లతో పాటు దరఖాస్తును పూర్తి చేసి తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు..

# మునుగోడు నియోజకవర్గంలో రోడ్లన్నీ 5.5 మీటర్ల వెడల్పు ఉండాలి





రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి
మునుగోడు లో రోడ్లన్నింటినీ నిర్మిస్తాం
కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష
సంస్థాన్ నారాయణపురం,

**జూన్ 17, (ప్రజాజ్యోతి) :** మునుగోడు నియోజకవర్గంలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్లన్నీ 5.5 మీటర్ల వెడల్పుతో ఉండాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో రోడ్ల కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు రోడ్లు పూర్తి నాణ్యతతో నిర్మించాలన్నారు. నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మునుగోడు ప్రక్రియలు, నిర్మాణం పురోగతి పనులను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న 57 రోడ్ల పనులు ఏ దశలో ఉన్నాయని, ఎప్పటి వరకు పూర్తి చేస్తారని ఆరా తీశారు. మరో 34 పిఆర్ రోడ్ల టెండర్ ప్రక్రియల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని రోడ్లను విడతలవారీగా నిర్మిస్తామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, ఆర్ అండ్ బి డిఈ శరత్చంద్ర, పిఆర్ ఏఈ సతీష్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు

**హుజూర్ నగర్, జూన్ 17 (ప్రజా జ్యోతి):** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు అధ్యక్షతన హుజూర్ నగర్ పట్టణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో కోదాడ కాంగ్రెస్ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి మంచి ఆయురారోగ్యాలతో ఉండి భవిష్యత్తులో మంత్రిగా బాధ్యతలు చేపట్టి వారి సేవలను రాష్ట్రస్థాయిలో ప్రజలందరికీ అందజేయాలని, ఆంజనేయ స్వామికి కుంకుమాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ, భారీ కేక్ కట్ చేసి పట్టణ కాంగ్రెస్ శ్రేణులందరూ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి బాట



**చందూరుజూన్ 17 (ప్రజా జ్యోతి):** చందూరు మండలం శిర్దేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలోనికి పంపించాలి అని అన్నారు. మానసిక వికాసానికి తోడ్పడటం చేయాలని అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాంబాబు ఏడబ్ల్యూ టి కె రాజేశ్వరి ఆశ కార్యకర్తలు పి జ్యోతి గర్భిణి స్త్రీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు

# జాహ్నవి టౌన్షిప్ నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట రూరల్,జూన్ 17(ప్రజాజ్యోతి):** మున్సిపల్ పరిధిలోని పదో వార్డు జాహ్నవి టౌన్షిప్ లో యాజమాన్య కమిటీని మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శిగా నామా ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులుగా నారాయణ కళింగ రెడ్డి, సహాయ కార్యదర్శిగా సుంకర బాలకృష్ణ, కోశాధికారిగా గుర్రం సంజీవరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ధరావత్ హుస్సేన్,బొల్లెద్దు నాగయ్య,అనంతుల ప్రతాపరెడ్డి, మహమ్మద్ రియాసత్ అలీ, బుద్ధ శ్రీనివాస్, కుసుమ వెంకట్రాంరెడ్డి,చల్లా విజయకుమార్ లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా గూడూరు శ్రీనివాస్, సహాయ ఎన్నికల అధికారిగా ఏడిండ్ల అశోక్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గుండ్రాల అశోక్,ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ లు మాట్లాడుతూ టౌన్షిప్ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు భరోసాతో అన్నదాతకు ఆసరా కల్పించిన ప్రభుత్వం



రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 17(ప్రజాజ్యోతి):** వ్యవసాయాన్ని పండుగలా మార్చుస్తూ,రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ప్రాంతమైన సూర్యాపేట జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.వానాకాలం – 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 2,85,344 మంది రైతులకు గాను మూడు ఎకరాల లోపు వరకు ఉన్న 2,17,698 మంది రైతులకు రూ. 167.69 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ అయినవని కలెక్టర్ తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు.వ్యవసాయ భూమి పెట్టుబడి భారం తగ్గించి,వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## జులై 9న జరుగు సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయండి

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను



**హుజూర్ నగర్ జూన్ 17 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బందులో సిఐటియు అనుబంధ సంఘాలు మద్దతు గా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరించడంతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇంటి. తిరపయ్య చింతకాయల. సీతయ్య పంగ. నరసరావు ములకలపల్లి. సత్యం ఉప్పతల .శీను దేశ బోయిన .శీను నరేష్ ములకలపల్లి. వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే లక్ష్యం



మోదీ జీ పాలన దేశానికే గర్వకారణం

చిలువేరు దుర్గయ్య

**చండూరు జూన్ 17 ( ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా దేశ సేవే పరమావధిగా ప్రధాని నరేంద్ర మోదీ జీ పదకొండు సంవత్సరాల పాలన స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు అధ్యక్షతన బంగారిగడ్డ గ్రామంలో మండల సంకల్ప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అతి సామాన్య నిరుపేద కుటుంబంలో పుట్టిన మోదీ జీ పేద ప్రజల ఆత్మ గౌరవం కాపాడేలా, వారి జీవితాలలో వెలుగులు నింపేలా అనేక సంస్కరణలు చేపట్టారని, ప్రధానంగా స్వచ్ఛ భారత్ మరుగుదొడ్లు, వన్ నేషన్ వన్ రేషన్ ఉచిత బియ్యం, ఉజ్వల యోజన గ్యాస్ సిలిండర్లు, పంటలకు ప్రమాద భీమా, ప్రతి రైతు ఖాతాలో ఏడాదికి ఆరువేలు, ఆడపిల్లల భవిష్యత్తు కొరకు సుకన్య సమృద్ధి యోజన, వృద్ధులకు అటల్ పెన్షన్, అకస్మాత్తుగా మరణిస్తే కుటుంబానికి భరోసాగా 2 లక్షల ప్రమాద భీమా, చిరు వ్యాపారులకు ముద్రాలోన్లు, జాతీయ రహదారులు, గ్రామీణ రోడ్లు ఇలా అనేక సంక్షేమ పథకాలతో పేదల పెన్నిధిగా మోదీ జీ నిలిచారని కొనియాడారు. అవినీతి, ఉగ్రవాద



రహిత దేశంగా సైనికుల రక్షణ కోసం, దేశ భద్రత కోసం పాటుపడుతూ ప్రపంచానికే దిక్సూచి గా నిలిచిన గొప్ప సేవకునిగా మోదీ చరిత్రకెక్కారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, సీనియర్ నాయకులు బొబ్బల మురళీ మనోహర్ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, మాదగోని నాగార్జున, మండల ప్రధాన కార్యదర్శులు పడసనబోయిన శ్రీను, ఆవుల అశోక్ యాదవ్, జిల్లా నాయకులు మాదగోని వెంకన్న, వరికుప్పల గిరి, మండల ఉపాధ్యక్షులు బరిగెల లింగస్వామి, నలపరాజు యాదగిరి, మండల కార్యదర్శులు దాసరి శంకర్, బోయపల్లి సాయి కుమార్, ఇరిగి శివ మండల నాయకులు కొండారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్గిరెడ్డి వెంకట్ రెడ్డి, నారపాక మహేందర్, పులిజాల రవీందర్, శ్రీపాల్ రెడ్డి, బండమీది వెంకన్న, ఉంగరాల దిలీప్, గంట రాము, యువ మోర్చా నాయకులు ఇడికూడా మోహన్, జక్కలి సందీప్, బూత్ అధ్యక్షులు నలపరాజు సత్తయ్య, నిమ్మల వెంకన్న, గుండెబోయిన దిలీప్, పాలకూరి దశరథ, కాటం ఆంజనేయులు, నాంపల్లి శేఖర్, మెరుగు అయోధ్య, చిలకరాజు రాజు, నాయకులు గోశ్నూరి శేఖర్, దోటి పరమేష్, కట్ట నాగరాజు, సాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 17(ప్రజాజ్యోతి):** ప్రపంచవ్యాప్తంగా వాసవి క్లబ్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ తెలిపారు. మంగళవారం సూర్యాపేటలో వాసవి క్లబ్ ల ద్వారా ఏర్పాటుచేసిన సేవా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో 8 క్లబ్బుల ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్షిప్పు, వాటర్ ట్యాంకులు, వ్యాపార అభివృద్ధికి పేద ఆర్యవైశ్యులకు సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. వాసవి క్లబ్ ఆర్యవైశ్యుల ద్వారా ఏర్పడి భారత దేశంలోనే కాకుండా 25 దేశాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. 33 జిల్లాల్లో లక్ష మంది సభ్యులతో కోట్లాది రూపాయలు వెచ్చించి అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. 2025 సంవత్సరంలో విద్య వైద్యం, వ్యాపార నిమిత్తం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష మంది సభ్యుల్లో పేద విద్యార్థులు చదువు కొరకు కోటి రూపాయలు వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి పథకం కు 50 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు 300 మందికి అందజేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం కొరకు తక్షణ సహాయంగా కోటి రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యుల్లో చనిపోయిన వారికి 25వేల రూపాయలు సహకారం, పేద ఆర్యవైశ్యులకు వివాహం నిమిత్తం 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం 52 సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్లు, డిసెంబర్2024 నెల నుండి జనవరి నెల2016 వరకు 10 కోట్లతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు. వాసవి క్లబ్ ద్వారా తాత్కాలిక కార్యక్రమాలు కాకుండా సమాజానికి ఉపయోగపడే శాశ్వత కార్యక్రమాలు నిర్వహించాలని సూర్యాపేట క్లబ్ నిర్వాహకులకు తెలిపారు. వాసవి వనిత క్లబ్ ద్వారా జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు 1000 లీటర్ల వాటర్ ట్యాంక్, డయాబెటిక్ క్యాంప్, పేద విద్యార్థులకు స్కాలర్షిప్, విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా 104 ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, సింగర్ కొండ రవీందర్ తోట శ్యాం ప్రసాద్, రాచర్ల కమలాకర్, గుండా శ్రీదేవి, బిక్కుమల్ల కృష్ణ, వెంపటి శబరి, డిస్ట్రిక్ ఇన్చార్జి గో సేవ మిట్టపల్లి రమేష్ వనితా క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి జెడిసి బుద్ధ శ్రీనివాస్ సెక్రటరీ పాలవరపు భవాని కోశాధికారి లకుమారపు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

-విద్యార్థులకు ముప్పై పలకలు అందచేసిన ఆధ్యాత్మికవేత్త ఊరే వెంకయ్య



**హుజూర్ నగర్ జూన్ (ప్రజా జ్యోతి)** పట్టణంలోని అంగన్వాడి 5,7,10 సెంటర్ల పరిధిలోని చిన్నారులకు మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆధ్యాత్మికవేత్త ఊరే వెంకయ్య పాల్గొని ముప్పై పలకలను అంగన్వాడీ సెంటర్లకు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలల్లో చిన్నారులకు విద్యను బోధించడం జరుగుతుందని, 30 నెలల నుండి 60 నెలల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరుతూ గత సంవత్సరం విద్య పూర్తి చేసుకున్న 60 నెలల పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు సోమమ్మ సునీత అంగన్వాడీ టీచర్స్ ఆకుల రజిని ఇట్టిమల్ల రేణుక మీసాల నాగమణి వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి సెక్రెటరీ వీరవెల్లి కొండలు సతీష శ్రీను రామ్ నరేష్ గణేష్ నిత్య అధిక సంఖ్యలో తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## కౌలుదారుల సమావేశం వాయిదా...

-సమావేశానికి హాజరుకాని కౌలు రైతులు

-మరో మారు సమావేశ తేదీని ప్రకటించిన కమిటీ సభ్యులు



**హుజూర్ నగర్ జూన్ 17 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవస్థాన వ్యవసాయ కౌవులుభూముల వేలంలో భాగంగా మంగళవారం దేవస్థాన ధర్మకర్తల మండలి కౌలుదారులతో కౌలు పెంపుదల సమావేశము ఏర్పాటు చేయగా సమావేశానికి కౌలుదారులు ఎవరు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని ఈనెల 26 శనివారం ఉదయం 11 గంటలకి కౌలుదారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవస్థాన ధర్మకర్తల మండలి తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య,కోలా కృష్ణ ప్రసాద్, తిపిరిశెట్టి హరీష్ కుమార్, వేముల నరసింహారావు, పెనుబల్లి హనుమంతరావు, మెరిగా కవిత, ఎక్స్ అఫీషియ మెంబర్ ముదుంబై హరీష్ కుమారా చార్యులు, దేవాదాయ ధర్మదాయ శాఖ మిర్యాలగూడ డివిజన్ ఇన్స్పెక్టర్ పి ఏడుకొండలు, హుజూర్నగర్ ఆర్ ఐ షరీఫ్, దేవాలయాల ఈవోలు గుజ్జుల కొండారెడ్డి, తుమ్మల వెంకట చలపతి,దేవస్థానం ఈవో ఎంపీ లక్ష్మణరావు, హుజూర్నగర్ పట్టణ ఏ ఎస్ ఐ రమేష్, దేవాలయ సిబ్బంది కిరణ్ గౌడ్, ఉపేందర్, రమేష్, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మస్థైర్యానికి స్ఫూర్తి...ఇండియా తొలి మహిళ బస్ డ్రైవర్ సరితా నాయక్





**మిర్యాలగూడ కు చేరుకున్న సరిత**

**తెలంగాణ సర్కారు ప్రోత్సాహం మరువలేనిది**

**మిర్యాలగూడ, జూన్ 17,( ప్రజాజ్యోతి ):** మహిళల ఆత్మస్థైర్యానికి స్ఫూర్తిగా నిలుస్తుంది ఇండియా మొట్టమొదటి బస్ డ్రైవర్ సరిత నాయక్... ఎక్కడో మారుమూల తండాలో పుట్టి... కుటుంబ పోషణ కోసం ఆటో నడిపి... కొంతమంది పెద్దల సహకారంతో దేశ రాజధాని ఢిల్లీ చేరుకుని... క్యాబ్ డ్రైవర్ గా... ఆపై బస్ డ్రైవర్ గా తర్ఫీదు పొంది... రాష్ట్రపతి చేతుల మీదుగా ఇండియా మొట్టమొదటి మహిళా బస్ డ్రైవర్ గా ప్రశంస అందుకుని... ఆపై స్వరాష్ట్రానికి తిరిగి వచ్చి ఆర్టీసీలో కొలువు కోసం దరఖాస్తు చేసుకోవడం... మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్ల సహకారంతో ఎలక్ట్రికల్ బస్సు నడిపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అనుకున్న లక్ష్యం సాధించి ఎందరో మహిళలకు స్ఫూర్తిగా నిలిచింది సరిత నాయక్. మంగళవారం హైదరాబాద్ నుండి మిర్యాలగూడ వరకు నడుస్తున్న ఆర్టీసీ బస్సును నడుపుకుంటూ చేరుకోవటంతో ఆమెను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అభినందించారు. ఈ సందర్భంగా సరిత నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలం సిత్య తండాకు చెందిన నిరుపేద కుటుంబంలో ఐదుగురు ఆడపిల్లల తర్వాత చిన్నదానిగా పుట్టానని, సోదరీల పెళ్లిళ్లు అయిపోయి అత్తవారింటికి వెళ్లిపోవడంతో తల్లిదండ్రుల పోషణ బాధ్యత చేపట్టి గ్రామంలో ఆటో నడిపే దానినని తెలిపింది. అనంతరం గ్రామానికి చెందిన కొందరి పెద్దల సహకారంతో, ప్రోత్సాహంతో ఢిల్లీ వెళ్లి క్యాబ్ డ్రైవర్ గా, ఆపై బస్ డ్రైవర్ గా శిక్షణ పొందినట్లు తెలిపారు. తనతో పాటు రాష్ట్రం నుండి ఐదుగురు శిక్షణకు రాగా తాను ఒక్కదాన్ని సెలెక్ట్ అయినట్టు తెలిపింది. రాష్ట్రపతి చేతుల మీదుగా ఇండియా తొలి మహిళ బస్ డ్రైవర్ గా ప్రశంసా పత్రం అందుకున్న తాను, తిరిగి స్వరాష్ట్రానికి చేరుకొని జెబిఎం సంస్థ లో ఎలక్ట్రికల్ బస్సు నడిపే కొలువు చేస్తూ దానిలో భాగంగా ఆర్టిసి బస్సు నడుపుతున్నట్లు తెలిపారు. తన ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలంటూ ప్రజావాణిలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తన గురించి తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెన్నుతట్టి ప్రోత్సహించి మరో మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకుపోవటంతో స్పందించిన ఆయన ముఖ్యమంత్రి ఆదేశాలతో తనకు ఆర్టీసీలో త్వరలో నోటిఫికేషన్ పడగానే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.తెలంగాణ తొలి మహిళ ఆర్టీసీ డ్రైవర్ గా కూడా తనకు గుర్తింపు వస్తుందన్నారు. మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, తనలాంటి వారిని వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పొన్నం ప్రభాకర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఆధునిక సమాజంలో మహిళలు దేనికి తీసిపోరని ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే ఇలాంటి లక్షా నైనా సాధించవచ్చు అని సరితా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణ మహిళా డిపాజిట్ డ్రైవర్ సరిత నాయక్ అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయం

**హైదరాబాద్ :** అసాంఘిక కార్యకలాపాలకు ప్రభుత్వ పాఠశాలలు నిలయాలుగా మారుతున్నాయి. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శిర్లాయిల్స్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, లెనిన్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో గంజాయి రాయుళ్లు స్వైర విహారం చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి సేవించిన మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. పాఠశాలలో ఉన్న లైట్లు, ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు ధ్వంసం చేస్తున్నట్లు ఉపాధ్యాయుల పేర్కొంటున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగేందుకు ప్రయత్నం చేస్తున్న తమపై గంజాయి రాయుళ్లు ఎదురుదాడికి పాల్పడుతున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, వాటర్ పైప్ లైన్లు, నల్లాలను సైతం ఎత్తుకుపోయినట్లు టీచర్లు పేర్కొంటున్నారు.జిల్లాలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు లక్షల వరకు నష్టం జరిగినట్లు మండల విద్యాధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. గంజాయి రాయుళ్లు చేస్తున్న అరాచకాలపై మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా టీచర్లకు, విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శిర్లాహిల్స్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సైతం సైతం ఇలాంటి ఘటనలు పునరావృత్తం అవుతున్నట్లు టీచర్లు పేర్కొంటున్నారు. గంజాయి సేవిస్తున్న వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

## సొంత ఖర్చులతో కోతుల నివారణ చర్యలు చేపట్టిన జంగారెడ్డి

**- హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు**



**చౌటుప్పల్, జూన్ 17 ( ప్రజా జ్యోతి )** మండలం లోని దేవలమ్మ నాగారం గ్రామంలో కోతులతో దాడిలో ప్రజలు. చిన్నపిల్లలు, పెద్దలు చాలా మంది గాయపడ్డారు. వాటి భయంతో చిన్నపిల్లలని ఆడుకోవడానికి, ఒంటరిగా పంపాలన్న భయంతో వనికిపోతున్నారు. కోతుల దాడిలో పదుల సంఖ్యలో చిన్న పిల్లలు పెద్దవాళ్లు తీవ్రంగా గాయపడ్డారు.దేవలమ్మ నాగారం గ్రామ పంచాయతీ ప్రజలు, మహిళలు, రైతులు, పెద్దలు ఈ విషయమై స్థానిక శ్రీ ఆదిమహా విష్ణు చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా,అయన వెంటనే స్పందించారు. ఈ విషయమై దేవలమ్మ నాగారం గ్రామ పంచాయతీ పెద్దలతో వరకాంతం జంగారెడ్డి చర్చించి, కోతులను వెంటనే తరిమి కొట్టాలనే సంకల్పంతో, కోతులను పట్టే వాళ్ళని పిలిపించారు. తన సొంత ఖర్చులతో సుమారు రూ. లక్ష తో కోతులను పట్టిస్తున్నారు.సొంత ఖర్చులతో కోతులను పాటిస్తున్న వరకాంతం జంగారెడ్డి కి పలువురు గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**మఠంపల్లి జూన్ 17 ప్రజా జ్యోతి** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మఠంపల్లి మండలంలోని బక్కమంతుల గూడెం సెక్టార్ అల్లిపురం అంగన్వాడి కేంద్రంలో సాముహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సూపర్వైజర్ నిర్మల పాల్గొని మాట్లాడారు విద్యాబుద్ధులను అంగన్వాడీ కేంద్రంలో నేర్పుతారని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని,ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, సీమంతం కార్యక్రమాలు చేసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల, కార్యదర్శి నరేందర్ రెడ్డి,దొనబండ తండా అంగన్వాడి టీచర్ సంతోష్ కుమారి, రాజలక్ష్మి, గురవమ్మ, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మొదలైన రాజకీయ సందడి

**నల్లగొండ :** గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమ వుతుండటంతో గ్రామాల్లో రాజకీయ నేతల్లో హడావుడి ప్రారంభమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతోంది. స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినా.. ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నిధులు నిలిచిపోయాయి. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడే పరిస్థితి నెలకొంది. దీనికితోడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే స్థితిలో ప్రభుత్వం లేదని ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధమైంది. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటన ఇందుకు ఊతం ఇస్తోంది.

**మొదట ప్రాదేశిక ఎన్నికలు**

మొదట జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాతే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అయితే జూలై రెండో వారంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలంటే ఈ నెల చివరిలోగా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉంటుంది. లేదంటే వచ్చే నెల మొదటి వారంలో షెడ్యూల్ ఇస్తే వచ్చే నెలాఖరు లేదా ఆగస్టు మొదటి వారంలో ఎన్నికలు నిర్వహించే వీలుంటుంది.

ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రచారం జరగడంతోపాటు ఎన్నికలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. గ్రామ పంచాయతీల్లో బ్యాలెట్ పేపర్ల ముద్రణ ఏర్పాట్లతో పాటు బ్యాలెట్ బాక్సులను కూడా ఆంధ్రప్రదేశ్ నుంచి తెప్పించి వాటికి మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచారు. గ్రామాలు, ఎంపీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను తయారు చేశారు. బ్యాలెట్ పేపర్లను తెచ్చి ఎస్పీ కార్యాలయంలో భద్రపరిచారు. ఎన్నికల సంఘం ఎప్పుడు షెడ్యూల్ ప్రకటించినా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని యంత్రాంగం చెబుతోంది.

బీసీ రిజర్వేషన్లు తేలకపోవడంతో వాయిదా..

బీసీ రిజర్వేషన్ల తేలకపోవడంతో గతంలో నిర్వహించాలనుకున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు విషయం ఇప్పటికీ కోర్టులో